

# జనం కోసం జేపీ'
# సురాజ్య యాత్ర

లోక్‌సత్తా
ప్రజలే ప్రభువులు

**మన సమస్యల్ని పార్టీలకతీతంగా చర్చిద్దాం రండి..**
**పరిష్కారాల్ని తేలుద్దాం.. మార్పుని సాధిద్దాం**

- ★ అప్పులపాలై చితికిపోతున్న చిన్న రైతులారా..
- ★ గుర్తింపే లేని కౌలురైతులారా...
- ★ నెక్ట్స్ ఏంటో తెలియని విద్యార్థులారా..
- ★ నిరాశలో ఉన్న నిరుద్యోగులారా..
- ★ ఎదిగే అవకాశాల్లేని బీసీల్లారా, దళితులారా..
- ★ దిగువకు, ఎగువకు మధ్య నలిగిపోతున్న మధ్యతరగతి ప్రజలారా...

**మీ సమస్యలు, మీ అభిప్రాయాలు, మీ సూచనలు**
**వినడానికి వస్తున్నాం .. చెప్పడానికి రండి..**

**విని ఏం చేస్తాం?**

- ★ విద్య, ఆరోగ్యం, నిరుద్యోగం,
- ★ కులవివక్ష, రిజర్వేషన్ల ఘర్షణ,
- ★ స్థానిక అధికారాలు లేకపోవడం,
- ★ లంచాలు, మహిళలపై వేధింపులు,
- ★ అప్పుల వ్యవసాయం...
- ★ ఏ ప్రభుత్వమున్నా దశాబ్దాలుగా చేసిన నిర్లక్ష్యం వల్ల ఇలా కొనసాగుతున్న మన మౌలిక సమస్యలను శోధిద్దాం..
- ★ అందరికీ ఆమోదయోగ్యమైన, తేలిగ్గా అమలుచేయగలిగిన పరిష్కారాల్ని నిగ్గుతేలుద్దాం..
- ★ వాటిని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళదాం..
- ★ సమస్యల పరిష్కారం కోసం కలిసి ఉద్యమిద్దాం
- ★ మార్పును సాధిద్దాం...

**మన సమస్యల పరిష్కారం కోసం ఒక్కటిగా కదులుదాం**
**జనహితం కోసం లోక్‌సత్తా జేపీ చేస్తున్న ఈ సురాజ్య యాత్రలో పాల్గొందాం...**

# జేపీతో కనెక్ట్ అవ్వండి!

**మన సమస్యల పరిష్కారం కోసం**
**పార్టీలకతీతంగా చర్చలు, కార్యక్రమాల్లో ముమ్మందూ భాగమవుదాం,**
**'మార్పు'ను సాధించుకుందాం!**

లోక్‌సత్తా వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టి దేశానికి మెరుగైన సేవలందించాలన్న తపనతో వైద్యవృత్తిని వదిలి ఐఏఎస్‌కు వచ్చారు. 16 ఏళ్ల ఐఏఎస్ కెరీర్‌లో నభూతో అనే రీతిలో తెలుగునాట పలు జిల్లాల్లో సేవలందించారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 8,000మంది నిర్వాసితులకు శిక్షణనిప్పించి ఉద్యోగాలు అందించటం నుంచి ప్రకాశం జిల్లాలో 2లక్షల ఎకరాలకు పైగా, ఎకరాకు కేవలం రూ.2,000తో సాగునీరు అందించటం వంటి వాటి దాకా అసమాన విజయాలను సాధించి చూపారు. ఎంత నిజాయతీ, సామర్థ్యం ఉన్నా వ్యవస్థ సక్రమంగా లేనందున 20శాతం ఫలితాలనే సాధించగలుగుతున్నానని భావించి, 80శాతం ఫలితాలను సాధించే వ్యవస్థ నిర్మాణం కోసం ఐఏఎస్‌కు రాజీనామా చేసి రాజకీయ, పాలనా సంస్కరణల కోసం లోక్‌సత్తా ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలం కూడా తీసుకోని ప్రజల కలెక్టర్ జేపీ. పెన్షన్ గురించి కూడా ఆలోచించకుండా పదవికి రాజీనామా చేశారు.

పార్లమెంటులో ఒక్క సభ్యుడు కూడా లేకుండా లోక్‌సత్తా ఉద్యమం ద్వారా దాదాపు 16 పెద్ద సంస్కరణలను సాధించారు. విద్యను, ఆరోగ్యాన్ని రాజకీయానికి కేంద్రబిందువు చేయటానికి పునాది వేశారు. ఇప్పటిదాకా రెండు లక్షలమంది యువతీయువకులకు ప్రజాస్వామ్య సంస్కరణలపై ఫౌండేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఎఫ్‌డీఆర్-1996), లోక్‌సత్తా (1997) ద్వారా శిక్షణనిచ్చారు. పెట్రోల్ బంకుల్లో కల్తీలను అరికట్టటం దగ్గర్నుంచి ఉన్నత న్యాయస్థానాల్లో జడ్జీల నియామకాల వరకు గత 20 ఏళ్లుగా ఉద్యమకారునిగా, పార్టీపరంగా, పార్టీలకతీతంగా జేపీ చేసిన కృషి వల్ల ఈ దేశానికి కొన్ని లక్షల కోట్ల లాభం చేకూరింది. 2జీ స్కాంలో లైసెన్సులు రద్దు చేయించి వేలం పద్ధతి తేవటం వల్లే కనీసం రూ.4లక్షల కోట్లు ఖజానాకు ఆదాయం వచ్చింది. రైతులు, యువత, మహిళలు, బీసీలు, దళితులు అపారంగా లాభపడ్డారు. లోక్‌సత్తా కృషి, సాధించిన విజయాల గురించి సంస్థ ప్రచురణల్లో, వెబ్‌సైట్లలో చదవొచ్చు.

మన సమస్యల పరిష్కారం కోసం, అందరికీ ఎదిగే అవకాశాలను కల్పించటం కోసం, మనదేశాన్ని గొప్ప దేశంగా నిలపటం కోసం, అవినీతి, పేదరికం, వివక్ష లేని సమాజం కోసం 'యూత్ ఫర్ బెటర్ ఇండియా' కార్యక్రమాల్లో తప్పక పాల్గొనండి.

**వివరాలకు :** www.youthforbetterindia.com/interaction-with-dr-jp
www.fdrindia.org/interaction-with-dr-jp క్లిక్ చెయ్యండి

***మనం కాకపోతే ఇంకెవరు? .. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?***

**జేపీతో కాంటాక్ట్‌కు :**
www.twitter.com/jp_loksatta, www.facebook.com/jploksatta